www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -271 సోమవారం 05 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# భోగాపురం కల సాకారం..



## ల్యాండైన తొలి విమానం

**విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్**

**విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు**

**జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు**

**2014-19 లోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం**

**రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు**




విజయనగరం**జనవరి 4ప్రజావినికిడి**
విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, **మిగతాది 2లో...**



# న్యూయార్క్ జైలుకు మదురో

**వెనిజులా అధ్యక్షురాలిగా రోడ్రిగుయెజ్**

**అమెరికా చర్యను తప్పుపడుతున్న ప్రపంచ దేశాలు**

**ఖండించని మోడీ సర్కార్‌నేడు భద్రతామండలి సమావేశం**

**క్యూబా, మెక్సికో, కొలంబియాకు ట్రంప్ బెదిరింపులు**

**న్యూయార్క్ కోర్టులో తన అరెస్టుపై మదురో పిటిషన్**



వాషింగ్టన్/కారకాస్ : కారకాస్‌లో అమెరికా దళాలు నిర్బంధించిన వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో ప్రస్తుతం న్యూయార్క్ జైలులో ఉన్నారు. ఆయనను అమెరికా ప్రభుత్వం జైలు వంటి డిటెన్షన్ సెంటర్‌కు తరలించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా వచ్చిన డబ్బుతో ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న (నార్కో-టెర్రరిజం) ఆరోపణపై అక్కడ మదురోను విచారిస్తారు. మదురో దంపతులను సోమవారం న్యాయస్థానం ముందు హాజరు పరుస్తారని తెలుస్తోంది. **మిగతాది 2లో...**

# అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

**కేసీఆర్ వల్లే నష్టమంటూ తప్పుడు మాటలు**


**బాబుకు చెప్తే రాయలసీమ ఆపారని అబద్ధాలు**

**ఏపీ వాళ్లే తప్పంటున్నారు..**

**సిగ్గుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి**

**కేసీఆర్ ఆధ్వర్యంలో మరో జలపోరాటం: హరీశ్**

హైదరాబాద్, **జనవరి 4ప్రజావినికిడి**
నదీ జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షగా అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ వల్లే నష్టం జరిగిందంటూ తప్పుడు మాటలు మాట్లాడారని, సభలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా వ్యవహరించారని మండిపడ్డారు. ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ (**మిగతాది 2లో...**



## 2036 ఒలింపిక్స్ కోసం
# ప్రయత్నిస్తున్నాం
## : ప్రధాని మోదీ

**వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ**

**భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు**



**జనవరి 4ప్రజావినికిడి**
భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. **2లో...**

## కృష్ణా జలాలపై త్వరలోనే
# వాస్తవాలు వివరిస్తా

**రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య**

**రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం**

**కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు**



హైదరాబాద్**జనవరి 4ప్రజావినికిడి**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు **మిగతాది 2లో...**

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావు విచారణ

**నిందితులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ప్రశ్నలు**

**ఇది రాజకీయ కుట్ర అని ఆరోపణలను ఖండించిన నవీన్ రావు**

**కేసీఆర్, కేటీఆర్‌లనూ సిట్ విచారించే అవకాశం**

**కీలక దశకు చేరుకున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు**

హైదరాబాద్**ప్రజావినికిడి**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. నవీన్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారించింది. ఆదివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయన వాంగ్మూలం నమోదు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రణీత్ రావు, శ్రవణ్ కుమార్‌లతో నవీన్ రావుకు సంబంధాలున్నాయనే ఆరోపణల **మిగతాది 2లో...**



# రాజ్యాంగం చలనశీల ఆలోచనల సమాహారం

**సవరించుకునే హక్కు రాజ్యాంగ నిర్మాతలే కల్పించారు : వెంకయ్యనాయుడు**

**'ముక్కలైన స్వాతంత్ర్యం', 'మన రాజ్యాంగం- మన ఆత్మగౌరవం' పుస్తకాల ఆవిష్కరణ**




**విజయవాడ కల్చరల్, జనవరి 4ప్రజావినికిడి**
రాజ్యాంగం పట్ల విశ్వాసమంటే.. దానిలోని అన్ని విషయాలనూ పూర్తిగా నమ్మి, ఆచరించేందుకు సిద్ధపడటమేనని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. బీజేపీ నాయకుడు రామ్‌మాధవ్ ఆంగ్లంలో రచించిన 'ముక్కలైన స్వాతంత్ర్యం', 'మన రాజ్యాంగం-మన ఆత్మగౌరవం' పుస్తకాల తెలుగు అనువాదాలను ఆదివారం విజయవాడ పుస్తక మహోత్సవంలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు**మిగతాది 2లో...**

## 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారం

**రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్**

**గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ**

**కొత్త అంబులెన్సులను చూపిస్తూ వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన నేతలు**



# నల్లమలసాగర్‌పై న్యాయపోరాటం...


## సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

**న్యాయ నిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు**

**కేంద్రం అనుమతులివ్వకుండా ఆదేశించండి**

**పిటిషన్‌లో కోర్టును కోరిన రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్**ప్రజావినికిడి**
గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. **మిగతాది 2లో...**



# న్యూయార్క్ జైలుకు మదురో

**(మొదటి పేజీ తరువాయి)**

మదురో అమెరికా నిర్బంధంలో ఉన్న నేపథ్యంలో వెనిజులా ఉపాధ్యక్షురాలైన డెల్సీ రోడ్రిగుయెజ్‌ను తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాల్సిందిగా వెనిజులా సుప్రీంకోర్టు ఆదేశించింది. పరిపాలనను కొనసాగించడానికి, దేశ రక్షణను కాపాడడానికి రోడ్రిగుయెజ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపింది. మదురోను తక్షణమే విడుదల చేయాలని రోడ్రిగుయెజ్ అమెరికాను డిమాండ్ చేశారు.

అమెరికా దళాల అధీనంలో ఉన్నప్పటికీ ఆయనే దేశానికి అధ్యక్షుడని స్పష్టం చేశారు. మదురో దంపతులు సజీవంగానే ఉన్నారనడానికి ఆధారాలు చూపాలని పట్టుపట్టారు. మరోవైపు వెనిజులాను ప్రస్తుతానికి తామే పరిపాలిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తమ తదుపరి లక్ష్యం క్యూబా, మెక్సికో, కొలంబియా కావచ్చునని ఆయన చెప్పారు. వెనిజులా ప్రతిపక్షలపై కూడా ట్రంప్ మండిపడ్డారు. కాగా అమెరికా దాడిలో కారకాస్‌కు తూర్పున ఉన్న హగ్యురోట్‌లోని విమానాశ్రయం దెబ్బతింది. కాలిపోయిన యంత్రాలు, దెబ్బతిన్న విమానం, భవనంతో పాటు నేలపై కొన్ని శిథిలాలు కన్పిస్తున్నాయి. దాడి కారణంగా రాజధానిలో అనేక వాహనాలు పూర్తిగా తగలబడి పోయాయి. జనా వాసాలపై కూడా అమెరికా సైన్యం దాడి చేసిందని వెనిజులా ఆరోపించింది. మృతులు, క్షతగాత్రుల సంఖ్య ను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. ఓ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌పై దాడి జరిగిందని, అందులో 40 మంది ఉన్నారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెలిపింది.

**హ్యాపీ న్యూ ఇయర్ : అధికారులతో మదురో**

అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డీఈఏ) అధికారులు మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను తీసుకొని ఏజెన్సీ కేంద్ర కార్యాలయంలోకి వెళుతున్న దృశ్యాల వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చేతికి సంకెళ్లతో ఉన్న 63 సంవత్సరాల మదురో నల్లని హుడ్ ఉన్న స్వెట్‌షర్ట్ ధరించి 'డీఈఏ ఎన్‌వైడీ' అని రాసి ఉన్న నీలి రంగు తివాచీ పరచిన కారిడార్‌లో నడుస్తూ కన్పించారు. ఆయన ఆ గదిలో అధికారులకు శుభరాత్రి, నూతన సంవత్సర శుభాకాంక్షలు అని చెప్పడం విన్పించింది. మదురోను ముందుగా సైనిక స్థావరానికి తీసికొని వెళ్లి ఆ తర్వాత న్యూయార్క్ నగరానికి తరలించారు. అక్కడి నుంచి బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌కు చేర్చారు. అది ఓ జైలు లాంటిది. కాగా మదురో కుమారుడు నికొలస్ ఎర్నెస్టో మదురో గెయెర్రాపై కూడా అమెరికా ఆరోపణలు మోపింది.

# భోగాపురం కల సాకారం..

**(మొదటి పేజీ తరువాయి)**

ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు. అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎంరాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలుభోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు




ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రాజెక్టు పనులను తానే ఆపించానని రేవంత్ చెబుతున్నారని, చంద్రబాబుపై ఒత్తిడి తెస్తే.. తన మాట మీద గౌరవంతో ఆయన ఈ ప్రాజెక్టు పనులు ఆపారంటూ అందరి చెవిలో పూలు పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు తప్పు అని, 2024లో ఏపీలో కూటమి సర్కారు రాకముందే కేంద్రం ఆ ప్రాజెక్టు పనులను నిలిపివేసినట్లు ఏపీ ప్రభుత్వం చెబుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు రేవంత్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో 'నదీ జలాలు.. కాంగ్రెస్ ద్రోహాలు' అనే అంశంపై హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ఇచ్చారు. తెలంగాణ సాగునీటి రంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టిందని, దశాబ్దాలుగా ఈ ప్రాంతానికి ఆ పార్టీ ద్రోహం చేస్తూనే ఉందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం, ఎన్‌జీటీతోపాటు పలుచోట్ల ఫిర్యాదులు చేస్తే.. అనుమతుల్లేని రాయలసీమ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలంటూ 2020లోనే ఆదేశాలు వచ్చాయని గుర్తుచేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఏపీలో జగన్ చేపట్టే ప్రాజెక్టు నిర్మాణాలను సమర్థించారంటూ రేవంత్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే.. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలన్నారు. గోదావరి నదిలో నిజాం కాలంలోనే మనకు దక్కింది 252 టీఎంసీలు అని హరీశ్‌రావు తెలిపారు. 60 ఏళ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనలో 265 టీఎంసీలు దక్కితే.. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక తొమ్మిదిన్నరేళ్లలో 383 టీఎంసీలకు హక్కులు సాధించామని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ కలిసి ఏటా సగటున 4.43 టీఎంసీలు సాధిస్తే.. బీఆర్ఎస్ హయాంలో ఏటా 40 టీఎంసీలు సాధించామన్నారు. మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనే కొత్త ట్రైబ్యునల్ ఏర్పాటుపై ప్రశ్నించామని, పాలమూరు, డిండిని కొనసాగిస్తామని కేసీఆర్ అందులోనే చెప్పారని తెలిపారు. టెలిమెట్రీలను పెట్టాలని కేసీఆర్ 2016లోనే చెప్పారని, నీళ్ల విషయంలో చంద్రబాబును, జగన్‌ను నిలదీశారని పేర్కొన్నారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించిన అంశాలను పూర్తిగా చదవకుండా దాచిపెట్టి.. సగం పేరాగ్రా?అబశ్రీశ్రీఫలు మాత్రమే చదివి అసెంబ్లీని రేవంత్ తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. పైగా, నిర్లజ్జగా ప్రజలను సైతం మభ్యపెట్టారని అన్నారు. కేంద్ర మంత్రి, జగన్‌ల సమక్షంలోనే పోతిరెడ్డిపాడును కేసీఆర్ వ్యతిరేకించారని, ఆ ప్రాజెక్టును ఆపకపోతే అలంపూర్ వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామంటూ హెచ్చరించారని గుర్తుచేశారు. అలాంటిది ఏపీ ప్రాజెక్టులకు నీటి పంపిణీకి కేసీఆర్ ఒప్పుకొన్నారంటూ.. అసెంబ్లీ సాక్షగా ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్టకథలు చెబుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 11 ప్రాజెక్టులకు డీపీఆర్‌లు పంపామని, అందులో 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించామని హరీశ్‌రావు తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టు పెండింగ్‌లో ఉందని, కాళేశ్వరం అదనపు టీఎంసీ అంబేద్కర్ వార్ధా డీపీఆర్ వాపస్ వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక పాలమూరు-రంగారెడ్డి వాపస్ వస్తే ఏమాత్రం స్పందించలేదన్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ సర్కారు ఒక్క డీపీఆర్ కూడా పంపలేదని, మూడు డీపీఆర్‌లు తిరిగి వచ్చాయని, ఒక్క క్లియరెన్స్ కూడా తేలేకపోయారని విమర్శించారు. ఈ విషయంలో బీఆర్ఎస్ సక్సెస్ రేటు 60‌% ఉంటే.. కాంగ్రెస్ సక్సెస్ రేటు ఘోరంగా మైనస్ 30% ఉందని అన్నారు. కాంగ్రెస్, టీడీపీ ద్రోహం వల్లే కృష్ణాలో 299 టీఎంసీలు వచ్చాయని, కానీ.. గోదావరిలో 933 టీఎంసీలకు మనం అనుమతులు సాధించామని తెలిపారు. కృష్ణా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత తమదేనన్నారు. కల్వకుర్తిలోనే 3.5 లక్షల ఎకరాలకు నీరందించినట్లు పేర్కొన్నారు. "కృష్ణాలో 50:50 వాటా ఇవ్వాలంటూ మా ప్రభుత్వం 28 లేఖలు రాసింది. అలాంటిది మేం మరణశాసనం రాశామని కాంగ్రెస్ అబద్ధాలాడుతున్నారు.. కేంద్రంపై పోరాటం చేసి, సుప్రీంకోర్టుకు వెళ్లి తెలంగాణ జలవాటా హక్కులను కాపాడుకున్నాం. సెక్షన్-3 సాధించిందే కేసీఆర్" అని హరీశ్‌రావు వివరించారు. ఐదారు నెలల్లో 500-600 టీఎంసీల నీళ్లు మనకు రాబోతున్నాయని తెలిపారు.

# 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారం

**రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్**

**గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ**

**కొత్త అంబులెన్సులను చూపిస్తూ వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన నేతలు**

**జనవరి 4ప్రజావినికిడి**

రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను ఉదాహరణగా చూపిస్తూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది.

ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలుదేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, రిమ్స్ ఆసుపఅబశ్రీశ్రీత్రి ప్రాంగణంలో గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన అంబులెన్సులను మీడియాకు చూపించారు. కొత్త ప్రభుత్వం కడపకు 6 కొత్త అంబులెన్సులను కేటాయించిందని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా జిల్లా ఆసుపఅబశ్రీశ్రీత్రిలో కొత్తగా వచ్చిన 6 అత్యాధునిక అంబులెన్సులను చూపిస్తూ, వైసీపీకి విమర్శించేందుకు ఏ అంశం లేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. మొత్తం మీద, వైసీపీ ఆరోపణలను కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతున్నారు.

# నల్లమలసాగర్‌పై న్యాయపోరాటం...

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్నిఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్ కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను పూనుకుంది. తక్షణమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ పనులు ఆపేలా సుప్రీంకోర్టు ఆదేశించాలని పలు అంశాలను ప్రస్తావించింది. మొదట్లో ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్ట్ పనుల స్వరూపం ఉండాలనీ, విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కావని పిటిషన్‌లో స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. అందుకు సంబంధించి కేంద్ర జల సంఘం, కేంద్ర జల మంత్రిత్వ శాఖ, గోదావరి నీటి యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందనీ, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొంది.

# 2036 ఒలింపిక్స్ కోసం ప్రయత్నిస్తున్నాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు. వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావు విచారణ

**(మొదటి పేజీ తరువాయి)**

నేపథ్యంలో సిట్ ఆయనకు నోటీసులు జారీ చేసింది. అయితే, ఈ ఆరోపణలను నవీన్ రావు తీవ్రంగా ఖండించారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేందుకే రాజకీయంగా ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. నిందితులతో తాను ఫోన్‌లో గానీ, నేరుగా గానీ ఎప్పుడూ మాట్లాడలేదని, తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో నవీన్ రావు విచారణ ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారులు, జర్నలిస్టులతో పాటు కొందరు న్యాయమూర్తుల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాప్ చేశారని ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. గత నెలలో ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావును సిట్ సుదీర్ఘంగా విచారించింది. ప్రభాకర్ రావు కస్టడీ విచారణపై సిట్ జనవరి 16న సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించనుంది. ఈ కేసులో ఇప్పటికే సిట్ అధికారులు మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ సహా పలువురు కీలక అధికారుల వాంగ్మూలాలను నమోదు చేశారు.

# కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తా

**(మొదటి పేజీ తరువాయి)**

రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. cనా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారుc అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# రాజ్యాంగం చలనశీల ఆలోచనల సమాహారం


. **(మొదటి పేజీ తరువాయి)**ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం రాతి మీద రాత కాదని, అది చలనశీలమైన ఆలోచనల సమాహారమన్నారు. అవసరాలకు అనుగుణంగా సవరించుకునే వెసులుబాటు హక్కును రాజ్యాంగ నిర్మాతలే భావితరాలకు కల్పించారని తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులనే కాక, అందులో పేర్కొన్న విధులను గుర్తించి యువత ఆచరించాలని సూచించారు. సత్యానికి దగ్గరగా, సంచలనాలకు దూరంగా ఉండే రచనలు పెరగాలని ఆకాంక్షించారు. సామాజిక బాధ్యత కలిగిన పౌరులంతా పుస్తకాలను బహుమతులుగా ఇవ్వాలని, పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించాలని కోరారు. రామ్ మాధవ్ మాట్లాడుతూ వ్యక్తులకైనా, సమాజాలకైనా కాలక్రమేణా అభిప్రాయాలూ, విశ్వాసాలూ మారడం సహజం, అనివార్యమన్నారు. దేశ విభజన తాలూకు దుష్పరిణామాలను నేటికీ అనుభవిస్తున్నామని చెప్పారు. దీనికి కారణమైన పరిణామాలను నేటితరం తెలుసుకోవాలన్నారు. వాటిని 21వ శతాబ్ది యువతకు తెలియజేయాలనే ప్రధాని మోదీ కోరిక మేరకు తాను ఈ రచనలకు పూనుకున్నానని చెప్పారు. ప్రచురణకర్త ఎమెస్కో విజయకుమార్ మాట్లాడుతూ ప్రచురణ రంగం ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలన్నారు. ఆర్ఎ?అబశ్రీశ్రీసఎస్ ప్రచారక్ ఆదిత్య మాట్లాడుతూ నేటి తరానికి స్వాతంత్ర్య కాలం నాటి చరిత్రను, అప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను సమగ్రంగా, సంక్షిప్తంగా అందించడంలో రామ్ మాధవ్ రచనలు చాలా ఉపయోగపడతాయన్నారు. పుస్తకాల సంపాదకుడు జి.వల్లీశ్వర్ కూడా ప్రసంగించారు.

# సాయిబాబా కుటుంబానికి చంద్రబాబు పరామర్శ



బేగంపేట, జనవరి 4 ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను టీడీపీ అధినేత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదివారం పరామర్శించారు. బేగంపేట భగవంతాపూర్‌లోని సాయిబాబా ఇంటికి వచ్చిన చంద్రబాబు.. సాయిబాబా భార్య, కుమారులను యోగక్షమాలను తెలుసుకున్నారు. సుమారు అర్ధగంట సేపు అక్కడే గడిపి సాయిబాబా కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. చంద్రబాబు వెంట టీడీపీ నేతలు కంభంపాటి రామ్మోహన్‌రావు, బక్కని నర్సింహులు, తీగల కృష్ణారెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, నర్సిరెడ్డి, అరవింద్‌కుమార్‌గౌడ్, కట్టా రాములు, మండూరి సాంబశివరావు, వల్లారపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఎన్‌టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడిగా పిన్నమనేని సాయిబాబా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌గానూ పని చేశారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బహుమతులు అందజేత





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
సంక్రాంతి పండుగ సంబారాల్లో భాగంగా ఆదివారం రోజు గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, ముందస్తుగా తెలుగు రాష్ట్ర ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లేలా ఆనందంగా గడపాలని కోరారు.ప్రజలంత సంతోషంగా ఈ పండుగ జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం,సౌభాగ్యం వెల్లివిరియాలని కోరారు.అనంతరం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, రమణారెడ్డి,యాద శంకర్, ప్రతీక్, రవీందర్ రెడ్డి,వీక్కీ,ప్రదీప్, విజయలక్ష్మి, భాస్కర్,మోహన్,కృష్ణరెడ్డి పెద్దఎత్తున మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు

# అయ్యప్పమహా పడిపూజకు హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఆదివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో మాడుగుల రవి గంట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అదేవిధంగా ఇరుముడి పూజ మహోత్సవానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది.అనంతరం పూజా కార్యక్రమం వద్ద ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద బ్లడ్ బ్యాంక్ వారి రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం,డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,విఠల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వెనిజులాపై అమెరికా సైనిక దాడి అప్రజాస్వామికం

## వెనిజులా అధ్యక్షుడు మధురో అరెస్టుకు ఏఐవైఎఫ్ ఖండన

### దాడిని ఖండిస్తూ నిరసన ధర్నా -ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి

**ప్రజావినికిడి,(మేడ్చల్):**
బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనిజులా దేశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నీచంగా సార్వభౌమాధికార నియమాలను ఘోరంగా ఉల్లంగిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి వెనిజులా దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో,ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ,చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయదడాన్ని నిరసిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలీఫెంటా కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని ట్రంప్ కు వ్యతిరేకంగా నిరసన ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మూడో ప్రపంచ దేశమైన వెనుజులాపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను వారు తీవ్రంగా ఖండించారు. ఆ దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడిపై,ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు,మానవ హక్కులకు,ఐక్యరాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమని వారు అన్నారు.వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ,న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులేనని వారు విమర్శించారు.ప్రపంచంలో




అత్యధిక చమురు నిక్షేపాలు కలిగిన దేశం వెనిజులా అని,ఆ నిల్వలను దోచుకోవాలనే నీచ కుట్రలతో,సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి ప్రతిరూపమని తెలిపారు.ఇవి అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదనీ,ఇవి మొత్తం వెనిజులా ప్రజలపై,వారి స్వాతంత్రంపై హక్కులపై జరిగిన దాడులని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవనీ, అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే ఆపాలనీ,ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని,భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి ఏఐవైఎఫ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుందన్నారు. ప్రజల ఐక్యతతోనే ఈ దుర్మార్గ కుట్రలు ఓడిపోతాయని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజల పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు,శేఖర్, సురేందర్, మధు,పవన్,చందు ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్,ఆతీఫ్,దీపక్, వుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మండపాక వద్ద రోడ్డు ప్రమాదం




**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి 4,**
వాజేడు మండలం మండపాక వద్ద భవన నిర్మాణ కూలీల బొలెరా ట్రాలీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి పల్టీ కొట్టిన వాహనం ఒకరు స్పాట్ లోనే మృతి చెందారు 14 మందికి స్వల్ప గాయాలు అయినట్టు సమాచారం కూలీలు మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తింపుక్షతగాత్రులను 108 వాహనంలో ఏటూరు నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపువెంకటాపురం మండలంలో ఇంటి నిర్మాణ స్లాబులు వేయడానికి వచ్చి తిరిగి వెళుతున్న క్రమంలో ప్రమాదంద్విచక్ర వాహనా దారులు అతివేగంగా రావడంతో ఘటన జరిగిందని స్థానికుల తెలిపారు.పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### బిజెపి రాష్ట్ర నాయకులు మెజి సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి

**ప్రజావినికిడి,(మహేశ్వరం):**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బోక్ ను అందచేసిన బిజెపి రాష్ట్ర నాయకులు మెజిసింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి,ఈ సందర్భం గా జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ,రాబోవు రోజుల్లో రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా అందులో బిజెపి కి మంచి పలితాలు వచ్చే విధం గా ప్రతి బిజెపి కార్యకర్త,నాయకులు కలసికట్టుగా కృషి చేయాలని అన్నారు. రోజు రోజు కు తెలంగాణ లో బిజెపి పవనాలు వీస్తున్నాయని అన్నారు.



# రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ..

### ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..

### రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానం..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గం లోని రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం భవనంలో ఏర్పాటుచేసిన 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి హాజరై 2026నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు.అనంతరం రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి,నెల్లి శివర్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుర్రం రవీందర్ రెడ్డి,కోశాధికారి నర్సింహారెడ్డి,మాజీ జడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి,విశాల శ్రవణ్ రెడ్డి,వెంకటరామ్ రెడ్డి,రెడ్డి జాగృతి జాతీయ అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి,నరేందర్ రెడ్డి,బార్ కౌన్సిల్ జగన్ మోహన్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు గుండుబావి శ్రీనివాస్ రెడ్డి,శంకర్ రెడ్డి,తోకల దామోదర్ రెడ్డి, రెడ్డి యువజన సేవ సమితి అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అజయ్ రెడ్డి,హరీశ్వర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,ఉమెంతలా శ్రీనివాస్ రెడ్డి,హన్మంత్ రెడ్డి,పోమాల్ పల్లి భూపాల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,శ్రీపత్ రెడ్డి,రవీందర్ రెడ్డి,హరి కేశవరెడ్డి,తిరుపతి రెడ్డి,యది రెడ్డి,మరియు రెడ్డి సేవ సమితి కార్యవర్గ సభ్యులు,రెడ్డి మహిళ సేవాసమితి కార్యవర్గ సభ్యులు,రెడ్డి యువజన సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బాలాజీ పొదుపు సంఘం ఆధ్వర్యంలో సంగెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఘన సన్మానం



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**సంగెం గ్రామం లో శ్రీ బాలాజీ పొదుపు సంఘం అధ్యక్షురాలు యెన్నం అనసూయ రెడ్డి ఆధ్వర్యంలో మరియు పాలక వర్గ సభ్యుల అందరితో సంగెం గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి,డిప్యూటీ సర్పంచ్ మహమ్మద్ షకీల్,వార్డ్ సభ్యులను కుమ్మరి సాయిరాం,బెర్రీ రోజా,చాకలి బాలమని, శివ వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ పొద్దుపూ సంఘం సభ్యులు,భారతమ్మ,చాకలి శాంతమ్మ, వెంకటేష్ యాదమ్మ,కడారి లక్ష్మమ్మ,యాదగిరి, ఎంకేపల్లి గోపాల్ రెడ్డి, లిగామయ్యా, రవీందర్,వెంకటేష్, కడారి శ్రీను,బీమయ్యా, గుండు నరేష్, పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## పాదయాత్రగా యాదగిరిగుట్టకు బయలుదేరిన గ్రామ సర్పంచ్ బృందం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని నందిగామ మండలం చేగురు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మంకాల శ్రీశైలం గెలుపొందిన సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి మొక్కు తీర్చుకొనుటకై చేగూర్ నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్రగా బయలుదేరిన చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం,ఉప సర్పంచ్ ఆవుల మంద శివ శంకర్ వార్డ్ సభ్యులు యువకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా మంకాల శ్రీశైలం మాట్లాడుతూ, నా గెలుపుకు కృషి చేసిన నాతోటి బృందానికి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ స్వామివారి ఆశీర్వాద బలంతో మరింత శక్తిని కూడగట్టుకొని గ్రామ అభివృద్ధిలో నియోజకవర్గ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తారని తెలియజేశారు.

## పుట్టిన ప్రతి ఒక్కరు ఉమ్రా యాత్ర చేయాలి

### మహమ్మద్ ఫయాజ్ అలి



**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 4,** పుట్టిన ప్రతి ఒక్కరు ఉమ్రా యాత్ర చేయాలని మహమ్మద్ ఫయాజ్ అలి అన్నారు. మక్కా, మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్న ఇస్లామిక్ మతపెద్దలు హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు కు చేరుకున్న వారికి కుటుంబ సభ్యులు,బంధువులు పూలమాలలతో స్వాగతం పలికారు. డిసెంబర్ 21న హైదరాబాద్ నుండి బయలుదేరిన 50 మంది ఉమ్రా యాత్ర తిరిగి జనవరి 4న హైదరాబాద్ చేరుకున్నారు. ఇస్లామిక్ మతస్థులు పవిత్రంగా భావించే మక్కా,మదీనా లలో ఉపవాస దీక్షలు చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహమ్మద్ ఫయాజ్ అలి మాట్లాడుతూ,ఎవరైతే దృఢ సంకల్పంతో ఉంటారో వారిగే భగవంతుని సన్నిధిలో ప్రార్దన చేసే భాగ్యం కలుగుతుందన్నారు. పుట్టిన ప్రతి ఒక్కరు ఉమ్రా యాత్ర చేయాలని కోరారు. ఉమ్రా యాత్ర చేసిన వారికి పున్య ఫలాలు కలుగుతాయని అన్నారు.

## మాడుగుల రవి స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ పోచమ్మ టెంపుల్ వద్ద మాడుగుల రవి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఆదివారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ మహా పడిపూజకు ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, అఖిలభారత విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మాడుగుల రవి ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని,అందరు బాగుండాలని ఆకాంక్షించారు. అనంతరం మాడుగుల రవి స్వామి మాట్లాడుతూ ఆ అయ్యప్ప దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ మహా పడిపూజకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. స్వామియే శరణమయ్యప్ప అని విచ్చేసిన స్వాములు భక్తులతో ప్రాంతమంతా హోరెత్తింది అని అన్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.

## కలుపు మొక్కలతో కాగితం తయారీ

### సిద్దిపేట జిల్లా చేర్యాలకు చెందిన ఐఐటీ విద్యార్థిని వినూత్న ప్రయోగం



చేర్యాల, జనవరి 4 : వ్యర్థాల నుంచి సంపద సృష్టించవచ్చని (వేస్ట్ టు వెల్త్) నిరూపించింది సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన ఐఐటీ విద్యార్థిని రేపాక భార్గవి. కర్ణాటక రాష్ట్రం ధార్వాడ్ ఐఐటీలో చదువుతున్న భార్గవి ఇటీవల హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నెల రోజుల పాటు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసింది. ఈ సందర్భంగా హెచ్‌వోడీ శ్రీనునాయక్, ప్రొఫెసర్ ఎస్. ఐలయ్యల మార్గదర్శకత్వంలో ఆమె ఒక వినూత్న ప్రయోగం చేపట్టింది. చెరువులు, కాలువల్లో విపరీతంగా పెరిగి పర్యావరణానికి ముప్పుగా మారుతున్న కలుపు మొక్కలను ఉపయోగించి కాగితాన్ని తయారుచేసింది. ఈ విధానాన్ని పారిశ్రామిక స్థాయిలో అమలు చేస్తే మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని భార్గవి వివరించారు. భార్గవి బృందాన్ని యూనివర్సిటీ అధికారులు అభినందించగా స్థానికులు ఆమె ప్రతిభను కొనియాడారు.

# సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు దిష్టిబొమ్మ దగ్ధం





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఆదివారం రోజు ఎల్బీనగర్ చౌరస్తాలో మేడ్చల్ రూరల్ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో సాంబశివరావు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్,గడ్డి అన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ హద్దులు దాటి వ్యక్తిగత దూషణలుగా మారాయని,దేశ ప్రధానిని ఈ విధంగా దూషించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు వ్యక్తపరచడం సహజమే అయినా, బాధ్యతాయుతమైన పదజాలాన్ని ఉపయోగించాల్సిన అవసరం ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా,ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ ప్రజల కోసం పోరాడాలని సూచించారు. ఈ నిరసన కార్యక్రమం అనంతరం స్వామి వివేకానంద150వ జయంతిని పురస్కరించుకొని ఆపరేషన్ సిందూర్ పేరిట నిర్వహించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించడానికి ఏబీవీపీ సిద్ధంగా ఉంది

### ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్ బిరాజ్







**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 4,** అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలలో భాగంగా ఆదివారం ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో రెండవ రోజు రాష్ట్ర స్థితి,విద్యారంగ స్థితిపై తీర్మానాలు ఆమోదించి బలపరిచారు. తదుపరి శంషాబాద్ నగరంలో ఏబీవీపీ భారీ శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో జాతీయ కార్యదర్శి శ్రావణ్ భీ రాజ్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి రాష్ట్రంలో సురక్షితంగా ఉన్నది ప్రతి ఇంటి నుండి ఒక హెడ్మా పుడతాడు అనే వాడుతున్న అర్బన్ నక్సలైట్లకు,దేశ వ్యతిరేక శక్తులకు హెచ్చరిక చేస్తూ ప్రతి ఇంటిలోకి దూరి మరీ సంఘవిద్రోశక్తులను భారత సైన్యం మట్టు పెడుతుందని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చాడని కానీ అధికారంలోకి వచ్చాక అధికారం లోకి వచ్చాక ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు రాక బడుగు బలహీన మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్య దూరమవుతున్నారని వెంబడి విద్యాశాఖ మంత్రిని నియమించాలని లేదంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని రైతులకు యూరియా కొరత రైతుల ఆత్మహత్యలు రాష్ట్రంలో మళ్లీ మొదలైన అని మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని యూనివర్సిటీల భూములను పూర్తిగా ప్రభుత్వం కబ్జా చేస్తూ విద్యార్థులకు తీవ్రని శ్లోకాన్ని మిగిలిస్తుందని తెలిపారు. మీ పరిపాలన లో మార్పు రాకపోతే మరో తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రావుల కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ,గ్రేటర్ హైదరాబాద్ మహానగరం కార్యదర్శి పృథ్వీతేజ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగీత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్ష,విద్యార్థి నాయకుడు శివ శంషాబాద్ నగర కార్యదర్శి భరత్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో జాతీయ యువ పార్లమెంట్

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** వనస్థలిపురంలోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో జనవరి 4వ తేదీన ఆదివారం జాతీయ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9,10 వ తరగతి విద్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్య విధానాలు, పార్లమెంటరీ ప్రక్రియలపై ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. విద్యార్థులు పార్లమెంటు సభ్యులు, మంత్రుల పాత్రలను పోషించి ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో గౌరవపదమైన పార్లమెంటరీ మర్యాదలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సమకాలీన సమస్యలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక ముఖ్యమైన జాతీయ అంశాలపై చర్చించారు. జాతీయ విద్యా విధానం (ఎన్. ఈ. పి) దానిలోని ప్రధాన అంశాలు,ఇండిగో విమాన సంక్షోభం, ఆపరేషన్ సింధూర్, మణిపూర్ హింస మొదలగు అంశాలపై చర్చ జరిగింది. అదే విధంగా మహిళలు, పిల్లల సంక్షేమం, భారత రైల్వే ఆధునీకరణ భద్రతపై కూడా చర్చ ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ చర్చలు సమగ్ర పరిశోధనతో కూడి విద్యార్థుల సామాజిక బాధ్యతభావాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి స్థానిక





కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి,మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల పరిపక్వత, జాతీయ అంశాలపై వారి అవగాహనను ప్రశంశించారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ మంజులా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రదర్శనపై గర్వం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితంలో అనుసంధానించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. లోటస్ ల్యాప్ విద్యార్థులు ఇటీవల అసంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారని,అంతేకాక ఎల్.వి ఎం 3-ఎం6 ప్రయోగాన్ని కూడా ప్రత్యక్షంగా వీక్షించేందుకు శ్రీహరికోటను సందర్శించారని తెలిపారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విలువల ఆధారిత విద్య,నాయకత్వ వికాసం,దేశభక్తి భావనతో కూడిన పౌరులను తీర్చిదిద్దడంలో తన నిబద్ధతను మరోసారి చాటి చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్ మహాలక్ష్మి,జోనల్ ప్రిన్సిపల్ ఉషాకిరణ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ శ్రీలక్ష్మి, సోషల్ టీచర్ అజయ్,ఇతర సిబ్బందిని ప్రసంసించారు. ఇటువంటి కార్యక్రమాలకు సహాకరిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. మంచి విద్యార్థులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రియాంక గాంధీ



**అస్సాం :** కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు అప్పగించింది( దీంతో ఆమె.. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించే స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత ప్రియాంకకు లభించిన తొలి సంస్థాగత బాధ్యత ఇదే కావడం విశేషం. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్‌ఉత్తర్వులు జారీచేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ సభ్యులు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్, సిరివెల్ల ప్రసాద్‌లు మెంబర్స్‌గా ఉన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటి వాటిని ఈ కమిటీ నిర్వహించనుంది. అస్సామ్‌తో పాటు 2026లో ఎన్నికలు జరగనున్న మరో మూడు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికీ ఛైర్మన్లను నియమించింది ఏఐసీసీ. అందులో భాగంగా పశ్చిమ్ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత బీకే.హరిప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించింది. ఇక.. కేరళ బాధ్యతలను రాజ్యసభ మాజీ సభ్యులు మధుసూదన్ మిస్త్రీకి(బీ తమిళనాడు, పుదుచ్చేరిలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి త్రిభునేశ్వర్ సారన్ సింగ్ దేవ్‌లకుఅప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో గత ఎన్నికల్లో(కాంగ్రెస్‌కు ఆశించిన స్థాయి ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో కొత్త ఎత్తుగడలో భాగంగా ఆ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసే దిశగా ప్రియాంక గాంధీకి బాధ్యతలు అప్పగించింది అధిష్ఠానం. ఆ రాష్ట్రంలో మొత్తం 126 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది బీజేపీ(దీభ్రూ) నేతృత్వంలోని ఎన్డీయే(చీణూ) కూటమి. అయితే.. ఎన్డీయే కూటమికి పోటీగా కాంగ్రెస్(జశీఅస్త్రీవంం పార్టీ.. ఏఐయూడీఎఫ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీకి స్క్రీనింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# త్రిసూర్ రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం వందలాది బైకులు దగ్ధం



**కేరళ :** కేరళలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. త్రిసూర్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఆదివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంతో పార్కింగ్ ఏరియాలో ఉన్న వందలాది బైకులు దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో ఆ పెయిడ్ పార్కింగ్ షెడ్‌లో సుమారు 600కు పైగా మోటార్ సైకిళ్లు ఉన్న ట్టు సమాచారం(ఓ విద్యుత్ తీగ బైక్‌లకు తగలడంతో ప్రమాదం చెలరేగిందని ప్రాథమికంగా నిర్ధారణ అవుతోంది. తొలుత రెండు మోటార్ సైకిళ్లలో ఈ మంటలు చెలరేగి.. ఆ తర్వాత వేగంగా పార్కింగ్ ప్రాంతమంతా వ్యాపించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో పార్కింగ్ ప్లేస్‌లో ఉన్న సుమారు 500కి పైగా బైకులు కాలి బూడిదైనట్టు సమాచారం. ఈ ఘటనలో పార్కింగ్ షెడ్ సహా రైల్వే స్టేషన్ రెండో గేటు వద్దనున్న టికెట్ కౌంటర్, ఆగి ఉన్న ఓ తనిఖీ వాహనం దగ్ధమయ్యాయి. అయితే.. అక్కడి వారు వెంటనే అప్రమత్తమై పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణ నష్టమూ వాటి ల్లలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక బృందాలు.. ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంపై పోలీసులు, రైల్వే అధికారులు దర్యాప్తు కొనసా గిస్తున్నట్టు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే దిశగా విచారణ చేపట్టినట్టు ఆ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కే.రాజన్ వెల్లడించారు. ప్రమాదానికి సంబంధించి.. వెంటనే నివేదిక సమర్పించాలని త్రిసూర్ నగర పోలీస్ కమిషనర్‌ను కోరినట్టు ఆయన చెప్పారు.

# ఎప్పటికీ మాదే అధికారం అనుకోవద్దు
# బీఎంసీ మేనిఫెస్టో విడుదల చేసిన ఠాక్రే బ్రదర్స్



**ముంబై:** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎప్పటికీ తామే అధికారంలో ఉంటామని బీజేపీ అనుకుంటే పొరపాటని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (వీచీూ) చీఫ్ రాజ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్రను యూపీ, బిహార్‌లా మార్చాలనుకుంటున్నారని విమర్శించారు. మహారాష్ట్ర ఈ దేశానికి దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లిన బీజేపీ ఇప్పుడు మహారాష్ట్రలో పోటీ లేకుండా అభ్యర్థులను గెలిపించుకోవడంపై ఏం చెబుతుందని ప్రశ్నించారు. బ్రిహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (దీమీః) ఎన్నికల మేనిఫెస్టోను తన సోదరుడు, శివసేన (ఖదీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి ఆదివారంనాడిక్కడ ఆయన విడుదల చేశారు. బీజేపీ, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకరపై ఈ సందర్భంగా ఠాక్రే సోదరులు విమర్శలు గుప్పించారు.అసెంబ్లీ చైర్మన్‌గా ఉన్న రాహుల్ నార్వేకర్ బహిరంగంగానే అభ్యర్థులను, ఓటర్లను బెదిరించడం దిగ్భ్రాంతికి కలిగించినట్టు ఉద్దవ్ థాకరే తెలిపారు. స్పీకర్‌పై వెంటనే చర్చలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నేతల సెక్యూరిటీ తీసేయాలని అధికారులకు ఆయన తెలిపారని, ఆయనకు అసెంబ్లీలో అధికారం ఉందే కానీ, బయట లేదని చెప్పారు. అభ్యర్థులను పోటీలేకుండా ఎన్నుకోవడం ద్వారా ఓటర్ల హక్కులను నార్వేకర్ కొల్లగొట్టారని, ఆయనపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రాంతాల్లో ఉపఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.మోదీతో రాజీలేదు.ప్రధాని నరేంద్ర మోదీపై ఉద్ధవ్ ఠాక్రే విమర్శలు గుప్పించారు. ఃఇది ముఠా పాలనే కానీ, ప్రజాస్వామ్యం కాదు. ఓట్ చోరీకి పాల్పడుతుంటే రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నాం. ఇప్పుడు అభ్యర్థులను తస్కరిస్తున్నారు. మేము మాత్రం మోదీతో రాజీపడే ప్రసక్తే లేదు. రిటర్నింగ్ అధికారుల కాల్ రికార్డులన్నీ మాకు చూపించాలని ఎన్నికల కమిషన్‌ను మేము సవాలు చేస్తున్నాంః అని ఠాక్రే అన్నారు.

# క్వారీలో భారీ పేలుడు ఇద్దరు మృతి



**ఒడిశా :** ఒడిశాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ధెంకనాల్ జిల్లాలోని ఓ క్వారీలో భారీ పేలుడు సంభవించడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురు కార్మికులు గాయపడి శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిని రక్షించేం దుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.మోతంగా పీఎస్ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామ సమీపంలో ఓ రాతి క్వారీలో శనివారం రాత్రి కార్మికులు.. డ్రిల్లింగ్, మైనింగ్ పనులు చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో అక్కడి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహా ఒడిశా డిజాస్టర్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందాలు, డాగ్ స్క్వాడ్ అక్కడకు చేరుకున్నాయి. భారీ శిథిలాల మధ్య చిక్కుకున్న పలువురిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు అధికారులు. ఆధునిక యంత్రాల సాయంతో వారిని సురక్షతంగా బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు.. ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న అధికారులు.. ప్రజలెవరూ అటువైపు రాకుండా పోలీస్ సిబ్బంది గస్తీ కాస్తున్నారు.ఇక.. ధెంకనల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ ఈశ్వర్ పాటిల్ సహా ఎస్పీ అభినవ్ సోంకర్‌లు ఘటనా స్థలంలోనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పేలుడు కారణంగానే కొండచరియలు విరిగిపడ్డాయని స్థానికులు చెబుతున్నా.. అసలు కారణాలను తెలుసుకునే దిశగా దర్యాప్తు చేపట్టినట్టు వారు తెలిపారు.అయితే.. పేలుడు జరిగిన ప్రాంతంలో అక్రమంగా మైనింగ్ నిర్వహించడం చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ ప్రాంతంలో బ్లాస్టింగ్‌కు అనుమతి లేదని పేర్కొంటూ లీజుదారునికి 2025 సెప్టెంబర్ 8న ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అయినప్పటికీ.. నిబంధనలను ఉల్లంఘించి అక్కడ బ్లాస్టింగ్ కొనసాగించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం
# - ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు




వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించిందిఃవెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షభంలో భాగమైన అన్ని పక్షలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరి ంచుకోవాలని అన్ని పక్షలను కోరుతున్నాంః అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్?లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.అనవసర ప్రయాణాలు వద్దుభారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపిందిమదురో వెంటనే విడుదల చేయాలి : చైనావెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది.మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్?ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అదికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షరాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షరాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షరాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షరాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# ఎర్రకోట పేలుళ్లు- ఘోస్ట్ సిమ్ కార్డులు వాడిన వైట్ కాలర్ టెర్రరిస్టులు



**ఎర్రకోట :** నవంబర్ 10 ఎర్రకోట పేలుడు కేసులో కీలక విషయం వెల్లడైంది. వైట్? కాలర్? ఉగ్ర మాడ్యూల్‌లోని ముష్కర డాక్టర్లు ఘోస్ట్ సిమ్‌కార్డులను ఉపయోగించారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఘోస్ట్ సిమ్‌కార్డులు, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లతో ఉగ్ర డాక్టర్లు పాకిస్థానీ హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపినట్లు తేల్చారు. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలను ఫోన్లలోని యాక్టివ్, ఫిజికల్ సిమ్ కార్డులకు నిరంతరం లింక్ చేయాలని ఇటీవల టెలి కమ్యూనికేషన్స్ విభాగం ఆదేశించింది. దాని ఆధారంగా దర్యాప్తు చేయగా ఈ విషయం బయటపడ్డట్లు ఎన్?ఐఏ తెలిపింది. ముజమ్మిల్ గనై, అదీల్ రాథర్ వంటి అరెస్టైన ఉగ్ర వైద్యులు సహా ఆత్మాహుతి చేసుకున్న డాక్టర్ ఉమర్‌ఉన్ నబి రెండు నుంచి మూడు ఫోన్లను కలిగి ఉన్నారని వివరించింది. నకిలీ ఆధార్ కార్డులను ఉపయోగించి సిమ్‌లు జారీ చేసిన ఒక రాకెట్టును అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఫోన్‌లో భౌతిక సిమ్ లేకుండా మెసేజింగ్ యాప్‌లను ఉపయె ాగిస్తూ, ఇంటర్నెట్‌లో బాంబు తయారీ వంటివి నేర్చుకున్నారని ఎన్ఐఏ అధికారులు తెలిపారు.

# లక్ష మంది డ్రోన్ సైనికులతో స్పెషల్ ఫోర్స్
# శత్రువుల వెన్నులో వణుకు పుట్టించే భారత్



భారత సైన్యం తన రూపురేఖలను పూర్తిగా మార్చుకుంటోంది. భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సరికొత్త అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా సైన్యం చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద మార్పునకు శ్రీకారం చుట్టింది. ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా ఏకంగా లక్ష మందికి పైగా ఃడ్రోన్ ఆపరేటర్లఃతో ఒక భారీ మానవ సైన్యాన్ని తయారు చేసింది. అంతేకాదు, శత్రువుల స్థావరాలను ధ్వంసం చేసేందుకు ఃభైరవ్ః పేరుతో ఒక కొత్త స్పెషల్ ఫోర్స్‌ను రంగంలోకి దించింది. ఈ కొత్త దళం ఆధునిక సాంకేతికతతో శత్రువులను హడలెత్తించడానికి సిద్ధంగా ఉంది.భైరవ్, ఇది సామాన్య దళం కాదుఈ కొత్త ఃభైరవ్ః దళం ఏర్పాటు వెనుక భారీ వ్యూహం ఉంది. ఇది సాధారణ దళానికి, పారా స్పెషల్ ఫోర్సెస్‌కు మధ్య వారధిలా పనిచేస్తుంది. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం కీలకంగా మారింది. అందుకే ఈ దళంలోని ప్రతి సైనికుడికి డ్రోన్లను ఆపరేట్ చేయడంలో, వాటిని యుద్ధంలో వాడటంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరు శత్రువుల భూభాగంలోకి చొరబడి, వారి స్థావరాలను డ్రోన్ల సాయంతో కచ్చితత్వంతో దెబ్బకొట్టగలరు. అత్యంత వేగంగా, దూకుడుగా దాడులు చేయడం వీరి ప్రత్యేకత. వ్యూహాత్మక లోతుల వరకు వెళ్లి ఆపరేషన్లు చేయగల సత్తా వీరికి ఉంది.ఇప్పటికే 15 బెటాలియన్లు రెడీఆర్మీ హెడ్ క్వార్టర్స్ ఆదేశాల మేరకు ఈ దళాల ఏర్పాటు వేగంగా జరుగుతోంది. ఇప్పటికే సుమారు 15 భైరవ్ బెటాలియన్లను భారత సైన్యం సిద్ధం చేసింది. వీటిని రెండు సరిహద్దుల్లోని (పాక్, చైనా) వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భవిష్యత్తులో వీటి సంఖ్యను 25కు పెంచాలని సైన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలను, హైబ్రిడ్ వార్‌ఫేర్ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఃసన్స్ ఆఫ్ ది సాయిల్ః, ఎడారి వీరులు ప్రస్తుతం రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో ఈ దళం కఠోర శిక్షణ తీసుకుంటోంది. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విధానాన్ని అమలు చేశారు. ఃసన్స్ ఆఫ్ ది సాయిల్ః అనే కాన్సెప్ట్‌తో స్థానికులకే పెద్దపీట వేశారు. రాజస్థాన్ ఎడారి ప్రాంతం, అక్కడి వాతావరణం, భాష, భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న స్థానిక యువకులను ఈ బెటాలియన్‌లో ఎక్కువగా చేర్చుకున్నారు. వీరిని ఃడెజర్ట్ ఫాల్కన్స్ః అని కూడా పిలుస్తున్నారు. రాజస్థాన్ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకగా వీరు నిలుస్తారని అధికారులు చెబుతున్నారు. సదరన్ కమాండ్ పరిధిలోని ఎడారిలో వీరు స్వతంత్రంగా ఆపరేషన్లు చేయగలరు.అఖండ్ ప్రహార్‌లో సత్తా చాటారుగడిచిన ఐదు నెలలుగా వీరు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి శిక్షణ పొందుతున్నారు. ఇటీవల జరిగిన ఃఅఖండ్ ప్రహార్ః విన్యాసాల్లో వీరి సామర్థ్యాన్ని పరీక్షించారు. సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ సమక్షంలో వీరు తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించారు. టెక్నాలజీ, శారీరక దారుఢ్యం, తెలివితేటల కలయికగా ఈ దళం రూపుదిద్దుకుంది. ఈ ఏడాది జనవరి 15న జైపుర్‌లో జరగనున్న ఆర్మీ డే పరేడ్‌లో ఈ భైరవ్ దళం తొలిసారిగా కవాతు చేయనుంది.

# మోదీజీ ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు
# చేయలేరు వెనెజువెలా ఘటనపై ఒవైసీ రియాక్షన్!



**హైదరాబాద్ :** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన ఘటనపై ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వెనెజువెలాలో సైనిక చర్యలు చేపట్టి అక్కడి అధ్యక్షుడినే బంధించినప్పు డు.. మీరు పాకిస్థాన్‌కు వెళ్లి 26/11 ఉగ్రదాడికి పాల్పడిన మాస్టర్‌మైండ్స్‌ను పట్టుకురావచ్చు కదా అని ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరని ప్రశ్నించారు. మోదీజీ.. ముంబై దాడులకు కుట్రలు పన్నిన క్రూరులు.. అది మసూద్ అజర్ అయినా సరే.. లష్కరే తోయిబా ఉగ్రవాదులైనా సరే పాకిస్థాన్ నుంచి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక నియంత్రణతో కూడిన విధానాన్ని అనుసరిస్తుందని బీజేపీ ఎంపీ గులాం అలీ ఖటానా తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుంటాం తప్ప.. దేశాలను కాదని స్పష్టం చేశారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. మనం పొరుగు దేశాలు చిన్నవైనా, పెద్దవైనా వాటితో స్నేహపూర్వకంగానే ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావడం లేదని చెప్పారు.బిహార్ మంత్రి దిలీప్ జైస్వాల్ కూడా ఒవైసీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒవైసీ ఎప్పుడూ హెడ్‌లైన్లలో రావాలనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇప్పుడు ఒవైసీ ట్రంప్‌నకు కూడా సలహాలు ఇస్తున్నారని.. ఆయన సలహాలను ట్రంప్ కూడా పరిగణనలోకి తీసుకుంటాడేమో అని సెటైర్లు వేశారు.

# రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది

**సంగారెడ్డి, జనవరి 04**: రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సబ్జెక్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఐబీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నియోజకవర్గం ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, కృష్ణా జలాలపై మాట్లాడకుండా ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికే సరిపోతుందంటూ అధికార, విపక్ష పార్టీలపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను తిట్టడం, కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ తిట్టడమే తప్పా.. చిత్తశుద్ధితో చర్చ జరగడం లేదన్నారు. వలసల జిల్లాగా ఉన్న పాలమూరుకు పదేళ్ల పాలనలో



బీఆర్ఎస్, రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఏదో చేస్తాడని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రెండు పార్టీలు.. నష్టం చేస్తూనే ఉన్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు విజన్ లేదని చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని లక్ష్యంతో బీజేపీ నదుల అనుసంధానం పేరిట దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం నువ్వెంత తిన్నవు, నేనెంత తినాలే అనే ధ్యాసలోనే ఉన్నారన్నారు. శాసన సభలో ఓ మంత్రి పవర్ ప్రజంటేషన్ ఇస్తే ప్రతిపక్ష నేత మరో ప్రజంటేషన్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు విషయంలో నాటి బీఆర్ఎస్‌కు నేటి కాంగ్రెస్‌కు తేడా లేదని వివరించారు. ఈ రెండు పార్టీల సీఎంలు పాలమూరు ప్రజలను వంచించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశా రు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా 20 మంది ఎమ్మె ల్యేలు లేకపోవడం విడ్డూరమని ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు.

# లొంగిపోతున్న మావోయిస్టులు కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు

**కరీంనగర్ జిల్లా :** తండ్రి చనిపోయినా పోలీసుల నిఘా వలన ఆఖరి చూపునకు కూడా నోచుకోలేకపోయాడు. కనీసం తను పోయేముందైనా చిన్న కుమారుడిని ఃఒక్కసారైనా చూస్తానాః అని బాధ పడిన ఆ తల్లి హృదయం ఇప్పటికి కుదుటపడింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి డీజీపీ ఎదుట లొంగిపోయిన సమాచారం తెలియడంతో కిష్టంపేటలోని ఆయన కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. కరీంనగర్ జిల్లా లోని కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కంకణాల బాల్‌రెడ్డి, వీరమ్మ దంపతుల చివరి సంతానం రాజిరెడ్డికి ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలున్నారు. వీరిలో పెద్దన్న మల్లారెడ్డి చనిపోగా, మరో ఇద్దరు సోదరులు గ్రామంలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తల్లి వీరమ్మ ప్రస్తుతం కుమారులు, కూతుళ్ల వద్ద ఉంటుంది. కాల్వశ్రీరాంపూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రాజిరెడ్డి 1985లో పదో తరగతి పూర్తి చేశారు. పార్టీతో ప్రయాణం ఇలా :పీపుల్స్‌వార్ సిద్ధాంతాలు, జననాట్య మండలి పాటలకు ఆకర్షితుడైన రాజిరెడ్డి 1992 నుంచి 1994 వరకు మిలిటెంట్‌గా పని చేశారు. పోలీసుల నిర్బంధం పెరగడంతో 1995లో పూర్తి స్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1996 నుంచి 2001 వరకు పెద్దపల్లి, జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2002-03 వరకు పెద్దపల్లి ఏరియా కార్యదర్శిగా 2004-06 వరకు మంథని ఏరియా కార్యదర్శిగా పని చేశారు. 2006లో జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతూనే ఏటూరునాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా వ్యవహరించారు. 2021 నుంచి జేఎంఎండబ్ల్యూపీ (జయశంకర్, మహబూబాబాద్, ములుగు,



వరంగల్, పెద్దపల్లి) ఏరియా కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా అరిలోవా ప్రాంతానికి చెందిన అడ్లూరి ఈశ్వరి అలియాస్ రాంకోను వివాహం చేసుకున్నారు. cసాంకేతిక పరిజ్ఞానం వినియోగం భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు పోరాటం చేయడం అసాధ్యం. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి పునరావాసం కల్పిస్తోంది. అనారోగ్యం కారణంగా నేను లొంగిపోయా. మిగతా వారూ లొంగిపోయి ఎవరి బతుకు వారు బతకాలిc - రాజిరెడ్డి, మావోయిస్ట్‌మిగిలింది ఒక్కరే : మావోయిస్టు పార్టీలో పేరొందిన నేతలు లొంగిపోవడం, మరికొందరు ఎన్‌కౌంటర్‌లలో మృత్యువాత పడటంతో ఇన్నాళ్లు పెద్దపల్లి జిల్లా నుంచి ఇద్దరే మిగిలారు. అందులో తాజాగా కంకణాల రాజిరెడ్డి లొంగుబాటుతో మంథని మండలం శాస్త్రులపల్లికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి మాత్రమే ఉన్నారు. రాజిరెడ్డి తల్లి, వీరమ్మ మాట్లాడుతూ, cనేను వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాను. ఇన్నాళ్లు బతికున్న నాకు చిన్న కుమారుడిని చూడనుండటం ఆనందంగా ఉంది.c అని అన్నారు. ఇకపై కుటుంబంతో హాయిగా : మావోయిస్ట్?లు అంతా ఇలా లొంగిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తున్నారు. ఉద్యమ బాట పట్టిన తమ పిల్లలు ఇన్నాళ్లకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటి వరకు లొంగిపోయిన మావోయిస్టులకు కొత్త జీవితం ప్రారంభించేందుకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది. అంతేకాకుండా కొంత డబ్బు ఇచ్చి వారి మనుగడకు సాయపడుతుంది. అందుకే లొంగిపోతున్నారు : ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజున ఇచ్చిన పిలుపు మేరకు వీళ్లంతా వచ్చి లొంగిపోయారు. 2025 నుంచి ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారు.

# కొత్తగూడెంలో కేటీఆర్ పర్యటనను విజయ వంతం చెయ్యాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 4 :** ఈ నెల 7న భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమానికి హాజరవుతున్న కేటీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మనం అనుకున్న దానికంటే ఎక్కువ వస్తానని సర్పంచులుగా గెలుచుకున్నామని, అని అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ మాలో వర్గ పోరు వల్లే మాకు




తక్కువ స్థానాలు వచ్చాయని ప్రచారం చేసుకుంటున్నారని అది ముమ్మాటికి అసత్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రతి గ్రామంలో కార్యకర్తలు బలమైన కేడర్ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ అయినందున 60 డివిజన్లు మనమే సొంతం చేసుకోవాలని అన్నారు. ఈ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మచ్చ నాగేశ్వరరావు హరిప్రియ, భద్రాచలం ఇంచార్జ్ మానే రామకృష్ణ. రావులపల్లి రాంప్రసాద్. మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి. బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సింధు తపస్వి, మాజీ ఎంపీపీ శాంతి, అన్వర్ పాషా ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కనీ వినీ ఎరుగని రీతిలో మేడారం జాతర

## గిరిజన సంప్రదాయాల చిరునామా సమ్మక్క-సారలమ్మ గుడి

### సీతక్కతో కలిసి వన దేవతలను దర్శించుకున్న పొంగులేటి -ఆలయ అభివృద్ధి, మహా జాతర ఏర్పాట్లపై కాంట్రాక్టర్లతో సమీక్ష





**ములుగు/ఖమ్మం రూరల్, జనవరి 4**
సుందర శిల్పాలతో సమ్మక్క-సారలమ్మ ఆలయ ప్రాంగణం గిరిజన సంస్కృతీ సంప్రదాయాల చిరునామాగా మారనున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసీసరెడ్డి పేర్కొన్నారు. మంత్రి ధనసరి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరలతో కలిసి మంత్రి పొంగులేటి ఆదివారం వన దేవతలను దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి, జంపన్న వాగు సుందరీకరణ పనులను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమై అభివృద్ధి పనుల పురోగతి, మహా జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28-31 తేదీల మధ్య సమ్మక్క-సారలమ్మ మహా జాతరను చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడానికి తమ ప్రభుత్వం సంకల్పించిందన్న పొంగులేటి.. ఈ నెల 12 కల్లా ఆలయ ప్రాకారం పిటిభీమ్స్ అమరిక, గద్దెల రాతిస్తంభాలపై బ్రాకెట్ల ఏర్పాటు, ఆలయ ప్రాంగణం నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత ఏ కాంట్రాక్టర్ వాహనం ఉన్నా సీజ్ చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్. కేకన్‌ను ఆదేశించారు. సంక్రాంతి పండుగకు ముందు నుంచే ఈ నెలాఖరు వరకూ మేడారం ప్రాంతం విద్యుత్ కాంతుల వెలుగులో భక్తులకు కనువిందు చేయాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాగా, ఆర్థిక ఇబ్బందులున్నా అభివృద్ధి పనులు చేపడుతూనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పొంగులేటి.. సూర్యానగర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ.. పేదలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్‌లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రూ. 580 కోట్లతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షాకాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# హైదరాబాద్‌లో గాలి పీల్చితే ప్రమాదమే! - దారుణంగా పడిపోతున్న వాయు నాణ్యత

**హైదరాబాద్ :** గాలిలో నాణ్యత పడిపోవడంలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని ఢిల్లీతో పోటీ పడుతోంది. కొత్త ఏడాది తొలి రోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకుంది. ఇది థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీల ప్రకారం లెక్క. కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో మాత్రం కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదు కావడం గమనార్హం. సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు విశ్రాంత ప్రొఫెసర్లు



చెబుతున్నారు. హైదరాబాద్? నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా పీసీబీ గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే అని చెబుతోంది. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే ఉంది. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉండటం గమనార్హం. ఇంత వ్యత్యాసం ఉండకూడదని ఒక పక్క శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి నాణ్యతను యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే మెషిన్ల ధర ఒక్కొక్కటి దాదాపు రూ. 30 లక్షల వరకు ఉంటుంది. పీసీబీ వాడుతున్న పరికరాలు ఆ స్థాయిలో పని చేయలేవని పరిశోధకులు చెబుతున్నారు. మూడు రకాల గాలి కాలుష్యం : గాలిలో కాలుష్యాన్ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుని నాణ్యతను కొలుస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యర్థాల వాసనలన్నీ మొదటి రకంలోకే వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ దయాక్సైడ్, సల్ఫర్, మిథనాల్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకే ప్రమాదం ఉంటుంది. నిత్యం రోడ్డెక్కుతున్న 50 లక్షల వాహనాలు! : హైదరాబాద్‌లో దాదాపు 80 లక్షల వాహనాలుంటే రోజూ సగటున 50 లక్షల వరకు రోడ్డు మీదకు వస్తున్నాయి. వీటి నుంచి వెలువడే పొగ గాలి నాణ్యతను తీవ్ర ప్రభావితం చేస్తోంది. వీటితో పాటు భవన నిర్మాణాలు, చెత్తాచెదారం, మురుగు, పరిశ్రమల నుంచి వెలువడే ఘాటు వాసనలు వాయు నాణ్యతను మరింత క్షణింపచేస్తున్నాయి.

# ఆక్రమణలపై సమాధానం ఇవ్వండి కోదాడలో నిరుపేదలకు నోటీసులు

**కోదాడ :** కోదాడ పెద్ద చెరువును ఆక్రమించు కున్నారని, వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోగల వీధులలో రేకుల ఇల్లు, గుడిసెల వాసులు 372 మందికి రెవెన్యూ అధికారులు ఇటీవల నోటీసులు జారీచేశారు. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఈ నోటీసులు ఇచ్చారు. దాంతో బాధితులు కంటిమీద




కునుకు లేకుండా భయంభయంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆ ప్రాంతంలో పర్యటించారు. అధికారుల నుంచి నోటీసులు అందుకున్న బాధితులకు గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు. నోటీసులు అందుకున్న 372 మందిలో 200 మంది కూలీనాలీ చేసుకుని బతికే నిరుపేదలు ఉండటం గమనార్హం. తాము 50 ఏళ్ల నుండి ఇక్కడే జీవిస్తున్నామని, 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలీపనులు చేస్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా మీద ఈ జులుం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ముందు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీకు అండగా నేనుంటానని బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకురాలేదని అసహనం వ్యక్తంచేశారు.


# ఎల్లుండి ఆదిలాబాద్ బంద్

**ఆదిలాబాద్ :** ఎల్లుండి ఆదిలాబాద్ బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో సోయా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాణ్యత లేదని చూపుతూ గోడౌన్ ఇన్‌ఛార్జ్‌లు ఇప్పటికే కొనుగోలు చేసిన సోయా పంటను తిరిగి పంపిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు .ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 2,700 సోయా




బస్తాలను రిటర్న్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా మరో మూడు లారీల్లో తీసుకొచ్చిన సోయా పంటను కూడా అధికారులు రిజెక్ట్ చేశామని చెబుతున్నారు. ఈ నిర్ణయాలతో రైతులు అయోమయంలో పడిపోయారు. రైతుల సమస్యలపై స్పందించిన బీఆర్ఎస్ పార్టీ, రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ప్రకటించింది. నాణ్యత పేరుతో రైతులను వేధించడం తగదని, తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తోంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో జిల్లా వ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# తాగుబోతు ఆటో డ్రైవర్ వీరంగం



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టలో ఓ తాగుబోతు ఆటోడ్రైవర్ వీరంగం సృష్టించాడు. మద్యం మత్తులో ఉన్న అతని ఆటోను పోలీసులు సీజ్ చేయడంతో రెచ్చిపోయాడు. ఆటోలో నుంచి పామును తీసుకొచ్చి పోలీసులపై బెదిరింపులకు దిగాడు. పాతబస్తీ పరిధిలోని చాంద్రాయణగుట్ట చౌరస్తా వద్ద శనివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ ఆటో డ్రైవర్‌ను ఆపి పరీక్షంచగా రీడింగ్ 150 వచ్చింది. దీంతో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు ఆటోను సీజ్ చేశారు. అప్పుడు తన సామగ్రి ఉందంటూ ఆటో వద్దకు వెళ్లిన డ్రైవర్.. వెంటనే అందులో నుంచి ఒక పామును తీసుకొచ్చాడు. దాన్ని చేతికి చుట్టుకుని పోలీసులను బెదిరిస్తూ హల్‌చల్ చేశాడు. అప్రమత్తమైన పోలీసులు అదును చూసి అతన్ని పట్టుకునేలోపే.. పాముతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు.

# 4 నెలలైనా భారత్‌కు అందని ఆసియా కప్






సెప్టెంబర్ 28, 2025న జరిగిన ఏషియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఘనవిజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌ను వరుసగా మూడుసార్లు ఓడించి చిత్తు చేసింది. అయితే, ఈ విజయం సాధించి మూడు నెలలు గడిచినా టీమ్ ఇండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. సాధారణంగా టోర్నమెంట్ గెలిచిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. కానీ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటివరకు ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు. భారత్‌కు ట్రోఫీ ఇవ్వని మొహ్సిన్ నఖ్వీ..ఆసియా కప్ చరిత్రలో ఏ జట్టు గెలిచినా ఆ రోజే అధికారికంగా ట్రోఫీని అందజేయడం ఆనవాయితీ. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు, ఏసీసీ (ూజజ) అధ్యక్షుడు, పాకిస్థాన్ హోం మంత్రిగా ఉన్న మొహ్సిన్ నఖ్వీ హయాంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ చరిత్రలో ఇదొక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఆసియాలోనే అత్యంత బలమైన జట్టుగా భారత్ గెలిచినప్పటికీ, నఖ్వీ ట్రోఫీని అందజేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?ఆసియా కప్ ట్రోఫీ ఎక్కడ ఉంది?ఈ వివాదం అంతా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తీసున్న ఒక నిర్ణయంతో మొదలైంది. పాకిస్థాన్ హోం మంత్రి, పీసీబీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి సూర్య నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన నఖ్వీ ట్రోఫీని తీసుకుని మైదానం నుంచి వెళ్ళిపోయాడు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నఖ్వీని ఈ ట్రోఫీ గురించి అడగ్గా, "ట్రోఫీ ఎక్కడ ఉన్నా సురక్షతంగా ఉంది" అని బదులిచ్చాడు. దీనిని బట్టి భారత్‌కు ఇంకా ట్రోఫీ అందలేదని స్పష్టమవుతోంది. తాజా నివేదికల ప్రకారం, ఈ ట్రోఫీని దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ కాంప్లెక్స్‌లో ఉన్న ఏసీసీ కార్యాలయంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉంచారు. కేవలం అనుమతి ఉన్న అధికారులు మాత్రమే అక్కడికి వెళ్లగలరు. ఈ వివాదం ముగిసే వరకు దానిని నిశితంగా పర్యవేక్షస్తున్నారు.భారత్‌కు ట్రోఫీ ఎప్పుడు అందుతుంది?బీసీసీఐ, ఏసీసీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ మధ్య ఈ వివాదం ఇంకా సద్దుమణగలేదు. నఖ్వీ స్వయంగా తన చేతులతోనే భారత్‌కు ట్రోఫీ ఇవ్వాలని పట్టుబడుతుండగా, అతని చేతుల మీదుగా తీసుకోవడానికి టీమ్ ఇండియా సిద్ధంగా లేదు. ఐసీసీ కూడా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. మరి భారత్‌కు దక్కాల్సిన తన హక్కు (ట్రోఫీ) ఎప్పుడు అందుతుందో వేచి చూడాలి.

# భారత వన్డే జట్టులోకి సిరాజ్ పునరాగమనం



న్యూఢిల్లీ: సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్.. భారత వన్డే జట్టులోకి పునరాగమనం చేశాడు. స్వదేశం వేదికగా న్యూజిలాండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ శనివారం జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన ఈ జట్టులో హైదరాబాదీ సిరాజ్ చోటు దక్కించుకున్నాడు. గత కొంత కాలంగా టెస్టు బౌలర్‌గా కొనసాగుతున్న సిరాజ్‌ను సెలెక్టర్లు వన్డేలకు ఎంపిక చేశారు. ఇటీవల దక్షణాఫ్రికాతో సిరీస్‌కు సిరాజ్‌ను పక్కకు పెట్టిన సెలెక్టర్లు టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు బదులుగా జట్టులోకి తీసుకున్నారు.దీంతో బుమ్రా గైర్హాజరీలో పేస్ దళానికి హైదరాబాద్ స్పీడ్‌స్టర్ నాయకత్వం వహించనున్నాడు. సిరాజ్ రీఎంట్రీకి తోడు సెలెక్టర్లు గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయితే విజయ్ హజారే టోర్నీలో ఫామ్ నిరూపించుకోవడంతో పాటు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ అనుసరించి అయ్యర్ ఆడటం ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. గాయంతో సఫారీల సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి రాగా, విజయ్ హజారేలో రాణిస్తున్న వికెట్‌కీపర్ రిషబ్ పంత్ చోటు నిలబెట్టుకున్నాడు. గిల్ గైర్హాజరీలో సఫారీలతో సిరీస్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ కివీస్‌తో సిరీస్‌లో కీపర్‌గా కొనసాగనున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు నిరాశే ఎదురైంది. స్వదేశం వేదికగా త్వరలో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని హార్దిక్‌ను సెలెక్టర్లు పక్కన పెట్టారు. దీనికి తోడు మ్యాచ్‌లో పది ఓవర్లు వేసేందుకు బీసీసీఐ సీవోఈ నుంచి హార్దిక్‌కు అనుమతి లభించలేదు. పొట్టి ప్రపంచకప్ టోర్నీకి ముందు రిస్క్ తీసుకోవద్దనుకుంటున్న మేనేజ్‌మెంట్ అందుకు అనుగుణంగా పాండ్యాను పరిగణనలోకి తీసుకోలేదు.గైక్వాడ్‌కు నిరాశ:సఫారీలతో వన్డే సిరీస్‌లో సెంచరీతో రాణించిన యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌కు సెలెక్టర్ల నుంచి నిరాశే ఎదురైంది. రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో కోహ్లీ జతగా వన్డేల్లో రుతురాజ్ తొలి సెంచరీతో ఆకట్టుకున్నాడు. మరోవైపు గిల్, అయ్యర్ రాకతో తిలక్‌వర్మ, ధృవ్ జురెల్ తమ స్థానాలను కోల్పోవాల్సి వచ్చింది. తొలి ప్రాధాన్య కీపర్‌గా రాహుల్‌ను తీసుకున్న సెలెక్టర్లు దేశవాళీలో నిలకడగా ఆడుతున్న రిషబ్ పంత్‌కు రెండో కీపర్‌గా అవకాశమిచ్చారు.బుమ్రా లేని వేళ పేస్ బాధ్య తలను సిరాజ్, హర్షిత్ రానా, అర్ష్‌దీప్‌సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ పంచ ుకోనున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్‌రెడ్డి కొనసాగనుండగా, స్పిన్ ఆల్‌రౌం డర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ వ్యవహ రించనున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇదిలా ఉంటే ఒకే ఫార్మాట్ ఆడుతున్న రోకో ద్వయం రోహిత్, కోహ్లీని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవ కాశముంది.జట్టు వివరాలు: గిల్(కెప్టెన్), రోహిత్, విరాట్ కోహ్లీ, రాహుల్, శ్రేయాస్ అయ్యర్, సుందర్, జడేజా, సిరాజ్, రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్‌పంత్, నితీశ్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్, జైస్వాల్.

# అగ్గిరాజేసిన ఆ వివాదం ఐపీఎల్ 2026పై నిషేధం




ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ 'ఇండియన్ ప్రీమియర్ లీగ్ణ కి బంగ్లాదేశ్‌లో కూడా భారీగా అభిమానులు ఉన్నారు. అయితే, 2026 ఐపీఎల్ సీజన్ ప్రసారాలు బంగ్లాదేశ్‌లో నిలిచిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ, దౌత్యపరమైన విభేదాలు క్రికెట్ మైదానానికి పాకడమే దీనికి ప్రధాన కారణం. ముఖ్యంగా ఐపీఎల్ నుంచి బంగ్లాదేశ్ స్టార్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్ విడుదల కావడం ఈ వివాదాన్ని మరింత రాజేసింది.వివాదానికి దారితీసిన పరిస్థితులు..1. ముస్తాఫిజుర్ రెహమాన్ విడుదల.బీసీసీఐ ఆదేశాల మేరకు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ముస్తాఫి జుర్ రెహమాన్‌ను తన స్క్వాడ్ నుంచి విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇది బంగ్లాదేశ్ క్రికెట్ అభిమానుల్లో, ఆ దేశ క్రికెట్ బోర్డులో తీవ్ర అసంతృప్తిని కలిగించింది.గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?2. ప్రసార హక్కులపై నీలినీడలు..బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేసే ఛానెల్‌లపై నిషేధం విధించే ఆలోచనలో అక్కడి ప్రభుత్వం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ ఉత్పత్తులు, క్రీడలను బహిష్కరించాలనే డిమాండ్ అక్కడ పెరుగుతోంది. ఒకవేళ ప్రభుత్వం అధికారికంగా నిషేధం విధిస్తే, లక్షలాది మంది బంగ్లాదేశ్ క్రికెట్ ప్రేమికులు ఐపీఎల్ 2026 సీజన్‌ను వీక్షంచే అవకాశాన్ని కోల్పోతారు3. భద్రతా పరమైన ఆందోళనలు..భారత్‌లో జరగబోయే టీ20 ప్రపంచకప్ వేదికలను కూడా మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) ఇప్పటికే ఐసీసీని కోరింది. భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదని వారు వాదిస్తున్నారు. ఈ వరుస పరిణామాలు ఐపీఎల్ ప్రసారాలపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయి.

# ఏడాదిలో రూ. 10 నుంచి రూ.101లకు





స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని షేర్లు అంచనాలకు అందనంత వేగంగా దూసుకుపోతుంటాయి. ఎలీటకాన్ ఇంటర్నేషనల్ షేరు సరిగ్గా అదే చేస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఈ షేరు జెట్ స్పీడ్‌తో పరిగెడుతోంది. జనవరి 1, 2025న కేవలం రూ. 10.37 వద్ద ఉన్న ఈ షేరు ధర, ప్రస్తుతం రూ. 101 కి చేరుకుంది. దీని వేగాన్ని చూసి ఇన్వెస్టర్లు ఆశ్చర్యపోతున్నారు. ఈ మల్టీబ్యాగర్ జోరు చూస్తుంటే ఇది ఇప్పుడప్పుడే ఆగేలా కనిపించడం లేదు.ఎలీటకాన్ ఇంటర్నేషనల్ ప్రధానంగా సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులను తయారు చేస్తుంది. అయితే ఇప్పుడు ఇది ఎఫ్ఎమ్‌సిజి ( రంగంలోకి కూడా విస్తరిస్తోంది. గత నెలలోనే ఈ కంపెనీ రెండు వ్యవసాయ ఆధారిత (ూస్త్రతీశీ-ఝంవం) కంపెనీలలో మెజారిటీ వాటాను దక్కించుకుంది. తన వ్యాపారాన్ని విస్తరించు కోవడం, ఆదాయ మార్గాలను పెంచుకోవడమే ఈ కొనుగోలు ప్రధాన ఉద్దేశ్యం.ఏడాదిలో 1536 శాతం రిటర్న్స్.ఎలీటకాన్ ఇంటర్నే షనల్ షేరు ధర గత ఆరు నెలల్లో 175 శాతం పెరిగింది. 2025లో ఇప్పటివరకు ఈ షేరు 878 శాతం లాభాలను ఇచ్చింది. అదేవిధంగా గడిచిన ఏడాది కాలంలో ఏకంగా 1536 శాతం రిటర్న్స్‌ను తన ఇన్వెస్టర్లకు అందించింది. ఉదాహరణకు, ఎవరైనా ఇన్వెస్టర్ ఏడాది క్రితం ఈ షేరులో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, నేడు దాని విలువ దాదాపు రూ. 16,29,032 అయ్యేది.ప్రస్తావించదగ్గ నెగటివ్ పాయింట్: కంపెనీ ప్రైస్ టు బుక్ రేషియో 132.3 గా ఉంది. ఇది చాలా ఎక్కువ, కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.సంస్థాగత పెట్టుబడులు: పెద్ద ఇన్వెస్టర్లు ఈ కంపెనీలో 38.2% వాటాను కలిగి ఉండటం కంపెనీ భవిష్యత్తుపై నమ్మకాన్ని కలిగిస్తోంది.

# ట్రంప్ నిర్ణయంతో మరో దెబ్బ.. పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు



వెనిజులా సంక్షభం ప్రపంచవ్యాప్తంగా ఆర్థికం విషయాలపై ప్రభావితం చూపనుంది. ప్రధానంగా గోల్డ్, వెండి, క్రూడ్ ఆయిల్ ధరలపై ఎఫెక్ట్ పడనుంది. వీటి ధరలు పెరిగే అవకాశముంది. వెనిజులా సంక్షభంతో ఏయే రేట్లు పెరగనున్నాయో దానిపై విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో బంగారం, వెండి రేట్లు పెరగడం సాధారణమే. ట్రంప్ టారిఫ్ రేట్లు పెంచడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య వార్‌తో గోల్డ్ రేట్లు గత ఏడాదిలో భారీగా పెరిగాయి. అయితే 2026 ప్రారంభంలోనే మరోసారి పెద్ద ముప్పు వచ్చి పడింది. అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి.అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో బంగారం, వెండి రేట్లు పెరగడం సాధారణమే. ట్రంప్ టారిఫ్ రేట్లు పెంచడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య వార్‌తో గోల్డ్ రేట్లు గత ఏడాదిలో భారీగా పెరిగాయి. అయితే 2026 ప్రారంభంలోనే మరోసారి పెద్ద ముప్పు వచ్చి పడింది. అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి.వెనిజులాపై అమెరికా సైనిక దాడులకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ దాడులు ఎంతవరకు దారితీస్తాయనే చర్చ ప్రపంచవ్యాప్తంగా నడుస్తోంది. ఈ దాడులను ట్రంప్ కూడా సోషల్ మీడియా వేదికగా ధృవీకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా బంధించినట్లు తెలుస్తోంది. వెనిజులాపై అమెరికా సైనిక దాడులకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ దాడులు ఎంతవరకు దారితీస్తాయనే చర్చ ప్రపంచవ్యాప్తంగా నడుస్తోంది. ఈ దాడులను ట్రంప్ కూడా సోషల్ మీడియా వేదికగా ధృవీకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా బంధించినట్లు తెలుస్తోంది.ఆయన అరెస్ట్‌తో వెనిజుల భవిష్యత్ ఏంటి..? ప్రపంచ పరిణామాలు ఎలా మారనున్నాయనే చర్చ జరుగుతోంది.ఈ పరిణామాలతో సోమవారం బంగారం, వెండి రేట్లు భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే వెనిజులా ముడి చమురును ఎక్కువగా ఉత్పత్తి చేస్తోంది. దీని వల్ల ముడి చమురు ధరలు కూడా పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆయన అరెస్ట్‌తో వెనిజుల భవిష్యత్ ఏంటి..? ప్రపంచ పరిణామాలు ఎలా మారనున్నాయనే చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలతో సోమవారం బంగారం, వెండి రేట్లు భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే వెనిజులా ముడి చమురును ఎక్కువగా ఉత్పత్తి చేస్తోంది. దీని వల్ల ముడి చమురు ధరలు కూడా పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరలు రూ.2.50 లక్షల వరకు చేరుకోవచ్చని, గోల్డ్ ధర రూ.1.40 లక్షలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక క్రూడ్ ఆయిల్ ధర 65 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. సంక్షభం వల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయే ప్రమాదముంది. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా అనే చర్చ మొదలైంది. వెండి ధరలు రూ.2.50 లక్షల వరకు చేరుకోవచ్చని, గోల్డ్ ధర రూ.1.40 లక్షలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక క్రూడ్ ఆయిల్ ధర 65 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. సంక్షభం వల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయే ప్రమాదముంది. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా అనే చర్చ మొదలైంది.అయితే వెనిజులా రోజుకు 10 లక్షల బ్యారల్స్ చమురు మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. రోజూ 5 లక్షల బ్యారల్స్ మాత్రమే ఎగుమతి చేస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి చేసే చమురుతో పోలిస్తే ఇది ఒక శాతమే. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపకపోవచ్చని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. అయితే సంక్షభం ఎక్కువ రోజులు కొనసాగితే మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.అయితే వెనిజు లా రోజుకు 10 లక్షల బ్యారల్స్ చమురు మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. రోజూ 5 లక్షల బ్యారల్స్ మాత్రమే ఎగుమతి చేస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి చేసే చమురుతో పోలిస్తే ఇది ఒక శాతమే. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపకపోవచ్చని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. అయితే సంక్షభం ఎక్కువ రోజులు కొనసాగితే మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

# బంగారం ధరలపై మరో బిగ్ బాంబ్




బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల గోల్డ్ రేట్లు లక్షన్నరకు చేరుకుని సరికొత్త రికార్డ్ సృష్టించాయి. ఈ ఏడాది మరింతగా బంగారం రేట్లు పెరుగుతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. 2026 చివరి నాటికి గోల్డ్ రేట్లు కొత్త రికార్డ్ దిశగా వెళ్లే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో బంగారం రేట్లు ఇంకెంత పెరుగాయనే చర్చ సర్వత్రా నడుస్తోంది. ఇక బంగారంతో పాటు వెండి ధర కూడా ఇటీవల ఆల్ టైం రికార్డ్ నమోదు చేసింది. 2026లో గోల్డ్, వెండి రేట్ల అంచనాలు ఒకసారి చూద్దాం.బంగారం రూ.2 లక్షలు గత ఏడాది బంగారం ధరలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. చరిత్రలో ఎప్పుడూ లేనంతంగా రికార్డ్ నమోదు చేశాయి. దీంతో ఇక ఏడాది గోల్డ్ రేట్లు ఎలా ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. 2026లో గోల్డ్ రేట్లు మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని, తులం బంగారం రూ.2 లక్షలకు చేరుకోనుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక వెండి ధరలు ప్రస్తుతం కేజీ రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతుండగా.. 2026 చివరి నాటికి రూ.3 లక్షలు దాటవొచ్చని అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీని గమనిస్తే ధరలు పెరగడం తప్ప తగ్గే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.అం చనాలు ఇవే.2026 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.7 లక్షలకు చేరుకునే అవకాశముందట. ఇక కేజీ వెండి రూ.2.6 లక్షల వరకు చేరుకునే ఛాన్స్ ఉందంటున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు, డాలర్ బలహీనపడటం, బంగారంపై పెరుగుతున్న పెట్టుబడులే ధరలు పెరగడానికి కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇక వెండి ఉత్పత్తి తక్కువగా ఉండగా.. డిమాండ్ ఎక్కువగా ఉంది. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్ తయారీ లాంటి అనేక వాటిల్లో వెండి ఉపయోగిస్తున్నారు. దీంతో వీటి ధరలు కూడా తారాస్థాయికి చేరుకోనున్నాయనేది విశ్లేషకుల అభిప్రాయం. ఇటువంటి పరిస్థితుల్ల్ బంగారంపై పెట్టుబడి పెట్టేవారికి అధిక లాభాలు చూడనున్నారు. అతిగా అంచనాలు వేసుకోకుండా మార్కెట్‌ను అంచనా వేసి బంగారంలో పెట్టుబడులు పెట్టాలని2026 చివరి నాటికి రూ.3 లక్షలు దాటవొచ్చని అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీని గమనిస్తే ధరలు పెరగడం తప్ప తగ్గే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంచనాలు ఇవే.2026 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.7 లక్షలకు చేరుకునే అవకాశముందట. ఇక కేజీ వెండి రూ.2.6 లక్షల వరకు చేరుకునే ఛాన్స్ ఉందంటున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, చూస్తున్నారు. కాగా ఆదివారం 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ.1,35,820గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,24,500 వద్ద కొనసాగుతోంది. ఇక కేజీ వెండి రూ.2.57 లక్షల వద్ద కొనసాగుతంది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రభాస్ జోకర్ లుక్ అందుకే





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ ది రాజాసాబ్. డైరెక్టర్ మారుతీ తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ డ్రామాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. భారీ గ్రాఫిక్స్, భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. చాలా కాలం తర్వాత డార్లింగ్ మరోసారి తనదైన కామెడీతో ఆకట్టుకోనున్నాడు. దీంతో ఈ మూవీని చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేయనున్నారు. దీంతో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు.రాజా సాబ్ ప్రమోషన్స్ ఎంతో వేగంగా జరుగుతున్నాయి. చిత్రయూనిట్ వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే డైరెక్టర్ మారుతీ సైతం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రాజా సాబ్ 2 గురించి ఆసక్తికర విషయాన్ని లీక్ చేశారు. తన తెలియకుండానే రాజాసాబ్ గురించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ జోకర్ లుక్ గురించి ప్రశ్నించగా.. ఒక ఐకానిక్ పాత్రను మళ్లీ చేయడానికి స్టార్స్ ముందుకు రారు. అందుకు ప్రభాస్ ను ఎలా ఒప్పించారు అని అడిగారు.ఇందుకు డైరెక్టర్ మారుతీ మాట్లాడుతూ.. "ప్రభాస్ జోకర్ లుక్ లో కనిపించడానికి పెద్ద కథే ఉంది. అది రాజాసాబ్ పార్ట్ 2లో ఉంటుంది. ఆ లుక్ కు సంబంధించిన ప్రాధాన్యతను ప్రభాస్ కు చెప్పాను.. ఆయన ఒప్పుకున్నాడు" అని అన్నారు. దీంతో మాట్లాడుతూనే రాజా సాబ్ పార్ట్ 2 ఉంటుందని చెప్పేశాడు. ప్రస్తుతం డైరెక్టర్ మారుతీ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ప్రభాస్ ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు.

# విజయ్ దళపతి చివరి సినిమా జన నాయగన్ ట్రైలర్ వచ్చేసింది






కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు హీరోగా మెప్పించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. సొంతంగా పార్టీ స్థాపించి ఎన్నికలలో పోటీ చేసేందుకు రెడీ అయ్యారు. కొన్ని రోజులుగా అటు సినిమాలు చేస్తూనే.. మరోవైపు రాజకీయ ప్రచారాల్లో పాల్గొంటున్నాడు. అలాగే పూర్తిగా రాజకీయ నాయకుడిగా మారేందుకు సినిమాలకు సైతం రిటైర్మెంట్ ప్రకటింటారు. ఇప్పుడు ఆయన నటిస్తోన్న చివరి సినిమా జన నాయగన్. దీంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమాను జనవరి 9న రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్.తాజాగా శనివారం సాయంత్రం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇప్పుడు విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటుంది. తెలుగులో ఈ సినిమాను జన నాయకుడు పేరుతో రిలీజ్ చేయనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ జోడిగా పూజా హెగ్డే నటిస్తుంది. అలాగే మమితా బైజు, బాబీ డియోల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ సైతం మూవీపై మరింత బజ్ క్రియేట్ చేసింది.యాక్షన్ తోపాటు బలమైన భావోద్వేగాలు నిండిన మాస్ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను రూపొందించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. విజయ్ దళపతికి తమిళంతోపాటు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. డబ్ చేయగా మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇటీవల వారసుడు సినిమాతో నేరుగు తెలుగు ప్రేక్షకులను అలరించాడు. ఇప్పుడు జన నాయకుడు మూవీతో మరోసారి టాలీవుడ్ అడియన్స్ ముందుకు వస్తున్నారు.

# చీరలో హెబ్బాపటేల్



అందాల ముద్దు గుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు.తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు.కానీ రీసెంట్గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.కానీ రీసెంట్గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్పై ఓ లుక్ వేయండి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్పై ఓ లుక్ వేయండి.

# చూరకత్తి చూపులు కవ్వించే నవ్వులు



సోషల్ మీడియా ప్రపంచం ఎంతో మందికి లైఫ్ ఇచ్చిందని చెప్పడంలో సందేహం లేదు. ఒకప్పుడు సినిమా అవకాశాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్లు. కానీ ఇప్పుడు నెట్టింట వరుస రీల్స్, పోస్టులు చేస్తే చాలు సినిమా ఛాన్సులు వరిస్తున్నాయి. నెట్టింట టాలెంట్ నిరూపించుకుని సినిమాల్లో చాన్సులు కొట్టేసిన తాలా చాలా మంది ఉన్నారు. అందులో ఇమాన్వీ ఒకరు.ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సంపాదించుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. కొందుర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా సెటిల్ కాగా.. మరికొందరు హీరోయిన్లుగా ఛాన్సులు అందుకుంటున్నారు. అలాంటి వారిలో ఇమాన్వీ ఒకరు. ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సంపాదించుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. కొందుర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా సెటిల్ కాగా.. మరికొందరు హీరోయిన్లుగా ఛాన్సులు అందుకుంటున్నారు. అలాంటి వారిలో ఇమాన్వీ ఒకరు.సోషల్ మీడియాలో డ్యాన్స్ వీడియోస్ షేర్ చేస్తూ తెగ పాపులర్ అయ్యింది. అదే క్రేజ్ తో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న ఫౌజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. ఈ అవకాశం లభించడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ.

సోషల్ మీడియాలో డ్యాన్స్ వీడియోస్ షేర్ చేస్తూ తెగ పాపులర్ అయ్యింది. అదే క్రేజ్ తో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న ఫౌజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. ఈ అవకాశం లభించడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ.ఇమాన్వి ఎస్మాయిల్.. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను 1940ల నేపథ్యంలో యుద్ధం, న్యాయం ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఇమాన్వి ఎస్మాయిల్.. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను 1940ల నేపథ్యంలో యుద్ధం, న్యాయం ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఎరుపు రంగు చీరలో సింపుల్ మేకప్, సహజ లుక్స్ తో కట్టిపడేస్తుంది. చూరకత్తుల్లాంటి చూపులు.. కవ్వించే నవ్వులతో ప్రభాస్ అభిమానులను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. తండ్రి ప్రోత్సాహంతో యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. ఫుల్ టైం డ్యాన్సర్ గా మారిపోయింది. ఈవెంట్స్, రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆమెకు ఇన్ స్టాలో 7 లక్షల ఫాలోవర్స్ ఉన్నారు. ఢిల్లీలో పుట్టిపెరిగిన ఇమాన్వీకి డ్యాన్స్ ప్రాక్టీస్ చేసింది. తండ్రి ప్రోత్సాహంతో యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. ఫుల్ టైం డ్యాన్సర్ గా మారిపోయింది. ఈవెంట్స్, రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆమెకు ఇన్ స్టాలో 7 లక్షల ఫాలోవర్స్ ఉన్నారు.

# అందుకే భర్తతో విడిపోయా సంచలన విషయాలు తెలిపిన ఆమని



ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగి ఇప్పుడు క్యారెక్టరర్టిస్ట్ లుగా రాణిస్తున్నారు కొందరు హీరోయిన్స్. ఆ జాబితాలో సీనియర్ నటి ఆమని ఒకరు. అప్పట్లో ఆమనికి విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ లో ఆమానికి అభిమానులు ఎక్కువ. స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించారు. ఫ్యామిలీ ఎంటటైనర్ మూవీస్ లో ఆమని ఆకట్టుకున్నారు. ఇక ఇప్పుడు ఈ సీనియర్ హీరోయిన్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేస్తున్నారు. అమ్మ, వదిన పాత్రల్లో నటిస్తూ అలరిస్తున్నారు ఆమని. ఓ వైపు సినిమాలతో పాటు సీరియల్స్ లోనూ నటిస్తున్నారు ఆమని.కాగా గతంలో ఆమని ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితం, కెరీర్, పిల్లల పెంపకంపై అనేక వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడారు. పెళ్లి గురించి అడిగినప్పుడు, తమది లవ్ మ్యారేజ్ కాదని, అరేంజ్డ్ మ్యారేజ్ కూడా కాదని, కేవలం ఒక కనెక్ట్ అవ్వడం వల్ల జరిగిన బంధం అని తెలిపారు. ఆ సమయంలో ఆయన మంచితనం చూసి వివాహం జరిగిందని పేర్కొన్నారు. అయితే తన మాజీ భర్త ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాను మళ్లీ సినిమాల్లోకి వచ్చి అప్పులు తీర్చారని మీడియాలో వచ్చిన వార్తలపై ఆమని స్పందించారు. ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమని అన్నారు. తన మాజీ భర్త సినిమా ప్రొడ్యూసర్గా ఉన్నప్పుడు తలెత్తిన కొన్ని సమస్యలు తనే పరిష్కరించుకున్నారని, అప్పులన్నింటినీ రియల్ ఎస్టేట్ ద్వారా తీర్చేశారని ఆమె తెలిపారు.తనకు సినిమా అంటే ఉన్న ప్యాషన్ వల్లే మళ్లీ సినిమాల్లోకి వచ్చానని, బ్రేక్ తీసుకున్నది తానే అని స్పష్టం చేశారు. అప్పుడు తన భర్తకు కూడా తాను సినిమాల్లో ఉండటం ఇష్టం లేదని తెలిపారు. విడిపోవడం గురించి అడిగినప్పుడు, తమ బంధం ఎటువంటి పెద్ద సమస్యలు లేకుండా ఫ్రెండ్లీగా ముగిసిందని ఆమని పేర్కొన్నారు. తన మాజీ భర్త మంచి వ్యక్తి అని, తాను సినిమాల్లో బిజీగా ఉండగా, ఆయన తన వృత్తిపరమైన వ్యాపారంలో బిజీగా ఉన్నారని తెలిపారు. తాము ఇప్పటికీ మాట్లాడుకుంటున్నప్పటికీ, వేరుగా ఉంటున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా సింగిల్ పేరెంట్గా పిల్లల పెంపకంపై ఆమని తన అభిప్రాయాలను పంచుకున్నారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని..వారు తనకు ప్రపంచమే అని చెప్పారు. తన మొదటి ప్రపంచం సినిమా అయితే, రెండవ ప్రపంచం తన పిల్లలని వివరించారు. అదేవిధంగా హీరోయిన్గా స్థిరపడటానికి ఒక సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరం కష్టపడ్డానని, పిల్లలు కూడా ఆలస్యంగానే వచ్చారని తెలిపారు.

# లోక సినిమాకు ఫస్ట్ ఛాయిస్



ఇటీవల మలయాళీ ఇండస్ట్రీని షేక్ చేసిన సినిమా లోక చాప్టర్ 1. ఇందులో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటించింది. చాలా కాలంగా హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న కళ్యాణి కెరీర్ మలుపు తిప్పింది ఈసినిమా. దీంతో సౌత్ ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. విభిన్న కాన్సెప్ట్తో లేడీ ఓరియెంటెడ్ డ్రామగా వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి మలయాళీ డైరెక్టర్ డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. మలయాళంతోపాటు ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేశారు. లోక చాప్టర్ 1 పేరుతో తెలుగులోకి వచ్చిన ఈ సినిమాకు దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించారు.గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అలాగే అటు ఓటీటీలోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో కళ్యాణి కంటే ముందు పార్వతి తిరువోతును కథానాయికగా అనుకున్నారట. ఇదే విషయంపై ఆమెను చిత్రయూనిట్ సంప్రదించిందని.. కానీ కొన్ని కారణాలతో ఆమె ఈ చిత్రాన్ని మిస్సైందంటూ సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఈ రూమర్స్ పై స్పందించింది పార్వతి.మలయాళం, తమిళం భాషలలో విభిన్న కంటెంట్ చిత్రాలతో వరుసగా సక్సెస్ అందుకుంటుంది పార్వతి తిరువోతు. ఇప్పుడు ఆమెన ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ ప్రతమదృష్ట్య కుట్టకర్. ఈ మూవీ టైటిల్ లాంచ్ వేడుకకు పార్వతి సైతం హాజరైంది. ఈ సందర్భంగా ఆమెకు లోక సినిమా ఆఫర్ వచ్చిందా ? అని అడగ్గా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఇలాంటి ప్రశ్నలు అడగడం అనవసరం అని.. ఇలాంటి రూమర్స్ ఇంకా చాలా వింటుంటారని.. మీకు నచ్చింది మీరు వినుకోండి అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఇప్పుడు ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613